ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -56 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 7 జూన్ 2025



మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు.

**ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన మోదీ**



## ఐక్యతకు, సంకల్పానికి
# ప్రతీక..!

- చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- ఆపరేషన్ సింధూర్ అనంతరం జమ్మూకశ్మీర్ మోదీ తొలి పర్యటన
- అంజి వంతెన, రెండు వందేభారత్ రైళ్లను కూడా ప్రారంభించనున్న ప్రధాని

2లో

## ఎనిమిది జిల్లాలతో
# విశాఖ రీజియన్



- ఏపీ సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం భేటీ
- 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ప్రణాళిక
- విశాఖను మరో ముంబై నగరంగా అభివృద్ధి చేయాలని సీఎం సంకల్పం
- మూలపేట-కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధికి చర్యలు
- ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాల భూమి గుర్తించాలని అధికారులకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతాన్ని ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. శుక్రవారం నాడు సచివాలయంలో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనమిగతాది 2లో...



## తగ్గనున్న రుణభారం

- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు
- ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్
- నూతన రెపో రేటు 5.5 శాతంగా నిర్ణయం
- ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన కమిటీ భేటీ
- భారత్ వృద్ధి కొనసాగుతుందని ధీమా
- ద్రవ్య విధాన కమిటీలో ఏకగ్రీవంగా ఆమోదం

2లో.

## బనకచర్ల కోసం
# టెండర్ల ఆహ్వానం

**ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు**

**-త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం**

**ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు**



అమరావతి,**జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ- విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు.

మిగతాది 2లో...



## ప్రతీ ఏటా డీఎస్సీ

ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డిఎస్సీ చేపట్టాం:
మంత్రి నారా లోకేశ్

- చరిత్రలో తొలిసారి 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ
- ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీల భర్తీక నూరు శాతం
- అక్షరాస్యతే లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం
- నైపుణ్యం యాప్ ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగావకాశాలు
- విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకాల వేగవంతం
- త్వరలో 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు చర్యలు

2లో

## తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

**బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన**

- అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు



హైదరాబాద్, **జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు.కేమిగతాది

## పీఎస్ఆర్, మధులకు బెయిల్‌పై 9న నిర్ణయం

- పిటిషన్లపై హైకోర్టులో ముగిసిన వాదనలు
- గ్రూప్-1 కేసులో దర్యాప్తు కొనసాగుతోంది
- బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేస్తారు
- ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ వాదనలు
- దర్యాప్తునకు సహకరిస్తారు.. బెయిలివ్వండి
- పిటిషనర్ల తరపున న్యాయవాదుల విజ్ఞప్తి





2లో

## నెలకు రెండుసార్లు
# కేబినెట్ సమావేశాలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ
విధాన నిర్ణయాల్లో జాప్యం నివారించేందుకే ఈ చర్యలు



2లో

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

(మొదటి పేజి తరువాయి)

శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు- చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు-.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు- కేటాయిస్తున్నట్లు- ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్ధ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి-టె-న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాటన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని

శ్రీనగర్ **జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు అనుసంధానం ఇన్నాళ్లకు వాస్తవ రూపం దాల్చిందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా ప్రపంచంలో ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇన్నాళ్లకు కాశ్మీర్ ప్రజల కల నెరవేరిందని.. ఇది ఐక్యత, సంకల్పానికి చిహ్నంగా ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టు పూర్తి కావడం పట్ల ప్రశంసలు కురిపించారు, ఇది భారతదేశ మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఒక మైలురాయిగా కొనియాడారు. నేటి కార్యక్రమం భారతదేశ ఐక్యత మరియు సంకల్ప శక్తికి ఒక గొప్ప వేడుక అని మోదీ ప్రకటించారు. మాతా వైష్ణో దేవి ఆశీస్సులతో కాశ్మీర్ ఇప్పుడు భారతదేశపు విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించామని తెలిపారు.

ఇక ఇదే పర్యటనలో . శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుందన్నారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుందని పేర్కొన్నారు. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంత్రి యాత్రికులు ఇక సులభంగా దర్శించుకోవచ్చన్నారు మోదీ.

మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ అద్భుతమైన నిర్మాణంతో కశ్మీర్ లోయ దేశంలోని మిగిలిన ప్రాంతాలతో రైలు మార్గం ద్వారా అనుసంధానమైంది. ఇది ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భాగం.ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఏప్రిల్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సరిహద్దు దాటి చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' తర్వాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.చీనాబ్ నదిపై నిర్మించిన ఈ వంతెన ఇంజనీరింగ్ అద్భుతంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ ఆధారిత (కేబుల్-స్టేయిడ్) రైల్వే వంతెన అయిన అంజి వంతెనను కూడా ప్రారంభించనున్నారు. ఇది కూడా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది.

అంతేకాకుండా, శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా, శ్రీనగర్ మధ్య రెండు కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైళ్ల రాకతో, మొత్తం 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్ట్ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఈ పరిణామాలు జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. కాశ్మీర్ లోయకు అన్ని కాలాల్లోనూ నిరంతర రవాణా సౌకర్యం కల్పించాలనే దశాబ్దాల కల ఈ ప్రాజెక్టులతో సాకారమవుతోంది.

# తగ్గనున్న రుణభారం

- **ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు**

**ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్**

**జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**

దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.

**ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం**

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

**గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం**

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్

ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత



బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

"భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎనిమిది జిల్లాలతో విశాఖ రీజియన్

(మొదటి పేజి తరువాయి)

ప్రధాన అజెండాగా ఈ భేటీ సాగింది.ఈ సందర్భంగా, 8 జిల్లాలను కలుపుతూ విశాఖపట్నం కేంద్రంగా ఒక ప్రత్యేక ఆర్థిక రీజియన్‌ను (విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్) ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాంతాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, 2032 సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 120 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు.విశాఖపట్నం నగరాన్ని దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో అభివృద్ధి చేసేందుకు ఒక సమగ్ర ప్రణాళికను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, వివిధ ప్రాజెక్టుల నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాల భూమిని గుర్తించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనితో పాటు, మూలపేట నుంచి కాకినాడ వరకు సముద్ర తీరం వెంబడి రహదారిని (బీచ్ కారిడార్) అభివృద్ధి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా పర్యాటకాభివృద్ధికి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు దోహదపడుతుందని సీఎం వివరించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

**విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన



నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అద్భుతాలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు.

# పీఎస్ఆర్, మధులకు బెయిల్‌పై 9న నిర్ణయం

అమరావతి, **జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో అక్రమాల కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎసఆర్ ఆంజనేయులు, మధుసూదన్ బెయిల్ పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో ఇరువైపుల వాదనలు ముగిశాయి. ఆ పిటిషన్లపై సోమవారం నిర్ణయం వెల్లడిస్తానని న్యాయస్థానం ప్రకటించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కేసులో పీఎసఆర్(ఏ1), మధుసూదన్(ఏ2) ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ట్రయల్ కోర్టు బెయిల్ పిటిషన్లు కొట్టివేయడంతో వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు రాగా పీఎసఆర్ తరఫున న్యాయవాది నగేషరెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే గ్రూప్-1 జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనం చేపట్టారన్నారు. క్యామ్‌సైన్‌కు చెల్లింపులన్నీ పారదర్శకంగా జరిగాయన్నారు. పిటిషనర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటారని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. క్యామ్‌సైన్ మధుసూదన్ తరఫున న్యాయవాది ఉమేశ్ చంద్ర వాదనలు వినిపిస్తూ.. ఏపీపీఎస్సీ అప్పగించిన బాధ్యతను కాంట్రాక్టర్ హోదాలో పిటిషనర్ నిర్వర్తించారు తప్ప నిధులు దుర్వినియోగంతో సంబంధం లేదన్నారు. పోలీసులు నమోదు చేసిన ఐపీసీ సెక్షన్ 409 పిటిషనర్‌కు వర్తించదన్నారు. దర్యాప్తునకు సహకరిస్తారని, పిటిషనర్ అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పీపీ సాయి రోహిత్ వాదనలు వినిపిస్తూ.. పోలీసుల దర్యాప్తునకు పీఎసఆర్ సహకరించడం లేదని, దర్యాప్తు అధికారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం లేదని, అధికారులపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మూల్యాంకనం విషయంలో పిటిషనర్లు ఇరువురు కుట్రపూరితంగా వ్యవహరించారని చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందని, బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. బెయిల్ పిటిషన్లను కొట్టివేయాలని కోరారు.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

(మొదటి పేజి తరువాయి)

మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృధా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు."తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# నెలకు రెండుసార్లు కేబినెట్ సమావేశాలు

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, **జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రతి నెల మొదటి మరియు మూడవ శనివారాల్లో కేబినెట్ సమావేశం జరగనుంది. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగుతుంటాయి. అయితే, ఈ సమావేశాలు మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ప్రతీ ఏటా డీఎస్సీ

**ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టాం: మంత్రి నారా లోకేశ్**

**జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**



ఏపీలో డీఎస్సీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలుకుతూ, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టడం ఒక చారిత్రక ఘట్టమని రాష్ట్ర అభివర్ణించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, వయోజన విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఉన్నతాధికారులతో సుమారు నాలుగు గంటల పాటు సాగిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటనలు చేశారు.ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని అన్నారు. పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామని... మొట్టమొదటి సారిగా 4 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని చెప్పారు."రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి ఆదర్శంగా నిలపడమే మా లక్ష్యం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహిస్తున్నామని, వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా "అక్షర ఆంధ్ర" కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు. "ప్రస్తుతం రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు వారిలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండటం ఆందోళనకరం. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోనే తొలి మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా నిలవాలి" అని అధికారులకు నిర్దేశించారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు "నైపుణ్యం" యాప్‌ను మరింత పటిష్టం చేయాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులకు సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా, విశ్వవిద్యాలయాలన్నింటికీ ఒకే ఏకీకృత చట్టం తీసుకురానున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థులు క్యాంపస్ నుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగ నైపుణ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. దీనితో పాటు, రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, వివిధ విభాగాల డైరెక్టర్లు,

# జిల్లా జైలు మహిళా జైలు తనిఖీ

**బి. లీలా వెంకట శేషాద్రి ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ,**




**కర్నూలు ప్రతినిధి జూన్ 6(రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళ వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# సుందరయ్య సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టాలి

**- కమిషనర్ కి వినతి - సిపియం**



**కర్నూలు ప్రతినిధి జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుందరయ్య సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టాలని నగర కమిషనర్ ఎస్. రవీంద్రబాబు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి .నిర్మల. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు. పిఎస్. రాధాకృష్ణ. నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్. ఎస్ .రోశయ్య లతో కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నగర కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానం కొత్త బస్టాండ్ రోడ్డు నుండి మార్కెట్ యార్డ్ ఇందిరాగాంధీ నగర్, పంప్ హౌస్ అశోక్ నగర్ నేతాజీ రోడ్డు వరకు ఉన్న రోడ్డును సుందరయ్య కొత్త బస్టాండ్ నుండి ఇందిరాగాంధి నగర్ రోడ్డు ప్రారంభమయ్యే సర్కిల్ కి సుందరయ్య సర్కిల్ కౌన్సిల్ సమావేశం చేసిన తీర్మానం ప్రకారం అప్పటి మేయర్ బంగి అనంతయ్య సుందరయ్య సర్కిల్ బోర్డును కూడా ప్రారంభించడం జరిగింది 2010 సంవత్సరం 40 వ వార్డు కార్పొరేటర్ టి. రాముడు సుందరయ్య సర్కిల్ లో సుందరయ్య విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ఇచ్చిన లేఖను నగర కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలుపుతూ మేయర్ యస్. రఘురాం రెడ్డి చేసిన తీర్మానం కాపీలను ఇస్తూ నగరం కమిషనర్ వివరించడం జరిగింది అక్కడ సర్కిల్ ఏర్పాటు చేయకపోవడం వలన రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారుడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడం జరిగింది వెంటనే సుందరయ్య సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరిన విజ్ఞప్తికి స్పందిస్తూ నగర కమిషనర్ సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

# హిస్టరీ అధ్యాపకురాలు విజయలక్ష్మికి డాక్టరెట్



**కర్నూలు ప్రతినిధి జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)** క్లస్టర్ యూనివర్సిటీ కెవిఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జి. విజయలక్ష్మి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. చరిత్ర ఆచార్యులు ఎన్. కృష్ణారెడ్డి పర్యవేక్షణలో "తమిళనాడులో తెలుగు శాసనాలు సామాజిక సాంస్కృతిక అధ్యయనం" అనే అంశంపైన పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించారు. జి. విజయలక్ష్మి ఎస్వీ యూ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ బి. రాజమాణిక్యం డాక్టరెట్ ను జారీ చేశారు. జి. విజయలక్ష్మి మూడు పబ్లికేషన్లను, అలాగే దాదాపు 14 పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేయడం జరిగినది. డాక్టరేట్ అందుకున్న జి. విజయలక్ష్మి ను, పరిశోధన గైడ్ డాక్టర్ ఎన్. కృష్ణారెడ్డి ఉపకులపతి ఆచార్య వి. వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ రెడ్డి , క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులు , తల్లిదండ్రులు జి. అనంతయ్య, లలితమ్మ, బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# జిల్లా వాసులకు ప్రతిష్టాత్మకమైన యోగ భూషణ్ అవార్డులు




**కర్నూలు ప్రతినిధి జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాకు చెందిన యోగ గురువులు డాక్టర్ ఎస్.ముంతాజ్ బేగం,రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టిలకు అఖిలభారత యోగ శిక్ష సంఘం జాతీయ అధ్యక్షులు మంగేష్ త్రివేది ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అదియోగి యోగ భూషణ్ అవార్డులను ప్రకటించారు. 12 సంవత్సరాలుకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్విరామంగా యోగాలో సేవలందిస్తున్న వారికి ఈ జాతీయ వార్డు ప్రధానం చేస్తున్నట్లు మంగేష్ త్రివేది తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి,ముంతాజ్ బేగంలు మాట్లాడుతూ అఖిలభారత యోగ శిక్ష మహా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఢిల్లీలో అవార్డు అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమను ప్రోత్సహించిన వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వాసులకు అవార్డు రావడం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సీఈఓ విజయ్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, క్రీడా సంఘాల కార్యదర్శులు డాక్టర్ రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# స్మార్ట్ మీటర్ల పై పునర్ ఆలోచన చేయండి

## :ప్రభుత్వానికి సత్యం



**కర్నూలు ప్రతినిధి జూన్ 6(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు ప్రచారం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని జనత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం విపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల పై వ్యతిరేకించి అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్ల అమలు చేయడం సరికాదన్నారు . స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై భారం పడుతుందని సామాన్యులకు ఇబ్బందికరంగా మారుతుందని వస్తున్న విమర్శలపై ఆలోచన చేయాలని ఆయన కోరారు . ప్రతి ఇంటికి ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. తొలి దశలో 40 లక్షల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించేందుకు సిద్ధంగా ఉందని తెలిసింది అని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల వివాసాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాలని ఏపీ డి సి ఎల్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. మొదటగా ఆంధ్ర ప్రాంతంలో మీటర్లు బిగించేందుకు సిద్ధంగా ఉన్నారని, వీటితో పాటు వ్యాపార సంస్థలకు కూడా స్మార్ట్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవుతున్నాయని ఆయన తెలిపారు. స్మార్ట్ మీటర్ల వల్ల పేదలు మధ్యతరగతి వర్గాలకు నేను భారంగా అవుతుందన్న విమర్శలు ఉన్నాయని అని తెలిపారు. ముందుగా సొమ్ము చెల్లించే సోమత ఎంత మందికి ఉంటుందని ఆయన ప్రశ్నించారు. పల్లె సీమలో ప్రీపెయిడ్ చేయించుకునే అవగాహన లేకపోతే అంధకారంలో జీవనం సాగించాల్సి ఉంటుందన్నారు. ఒక్కో మీటర్ కు సుమారు 13000 అవు తుందని వీటిని వినియోగదారులే భరించాల్సి ఉంటుంది అని ప్రచారం జరుగుతుందని ని దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యుత్ శాఖ మంత్రి కి లేఖలు పంపిస్తున్నానని ఆయన తెలిపారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు సిద్ధమైతే రాయలసీమ ప్రాంతంలో మినహాయింపు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో చితికిన బ్రతుకులని ప్రభుత్వం సహృదయంతో ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు

# డిఎస్సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



కర్నూలు ప్రతినిధి జూన్ 06(రిపబ్లిక్ న్యూస్) డిఎస్సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్ధులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు..

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు.- రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)** ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఆటోనగర్‌లో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఏపీటీపీసీ కార్యాలయాలను మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ఎంతో కీలకమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఐదేళ్లలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తీసుకురావాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాల్లోకల్లా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఒక ప్రణాళిక ప్రకారం పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషనల్ కార్పొరేషన్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సెట్ చేసుకుంటూ వెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# శ్రీ విజయ దుర్గ కార్డియాక్ 'లో.. స్టెంట్ సక్సెస్.

**రోగి గుండెకు మూడు రక్తనాళాలు పూడుకుపోయాయి.. - స్టెంట్లు వేసి.. ప్రాణాలు కాపాడిన వైద్యులు వెల్లడించిన హాస్పిటల్ ఎం.డి. డా. వసంత కుమార్**



**కర్నూలు ప్రతినిధి జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్ )** నగరంలోని శ్రీ విజయ దుర్గా హాస్పిటల్ లో అరుదైన చికిత్స చేసి%ౌ% విజయం సాధించారు. గుండెకు సంబంధించి మూడు రక్తనాళాలు పూడుకుపోవడంతో గుండె నొప్పితో బాధ పడుతున్న సదరు రోగి శ్రీ విజయ దుర్గా హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరారు. ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ( ఓసీటీ) ద్వారా రోగి గుండెకు సంబంధించి మూడు రక్తనాళాలు బ్లాక్ అయినట్లు నిర్ధారించిన శ్రీ విజయ దుర్గా హాస్పిటల్ వైద్యులు.. ఒకేసారి మూడు స్టెంట్లు వేసి రోగి ప్రాణాలు కాపాడారు. శుక్రవారం హాస్పిటల్ ఎం.డి. కార్డియాక్ వైద్యులు డా. వసంత కుమార్, డా. అనిరుధ్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. కర్నూలుకు చెందిన వృద్ధుడు ( 68) గత కొన్నేళ్లుగా గుండె నొప్పితో బాధపడుతూ ఉన్నాడు. మే నెలలో చికిత్స నిమిత్తం వచ్చిన ఆ వృద్ధుడి గుండెకు మూడు రక్త నాళాలు బ్లాక్ అయినట్లు ఓసీటీ విధానం ద్వారా గుర్తించారు. ఈ విధానంలో ఎక్కడ బ్లాక్ అయింది%ౌ% ఎంత మేరకు ఉంది.. పొడవు, వెడల్పు ఎంత తదితర అంశాలపై నిర్ధారణకు వచ్చారు. ఆ తరువాత ఓసీటీ విధానంలో అతడి గుండెకు మూడు వాల్వ్ లు వేసేందుకు అనుకూలంగా ఉండటంతో స్టెంట్లు వేశామని తెలిపారు. ఆధునిక పరికరాలతో%ౌ% నూతన చికిత్స విధానం హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాల్లో మాత్రమే నిర్వహిస్తారని, ఇప్పుడు కర్నూలులోని తమ హాస్పిటల్‌లో కూడా చికిత్స చేసి%ౌ% విజయం సాధించినట్లు శ్రీ విజయ దుర్గా హాస్పిటల్ అధినేత, సీనియర్ కార్డియాక్ వైద్యులు డా. వసంత కుమార్, డా. అనిరుధ్ కుమార్ వెల్లడించారు.

# కేడీసీసీ చైర్మన్గా డి విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)** కర్నూల్ కేడీసీసీ చైర్మన్గా డి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు అనంతరం ఆయన టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు ప్రగతి పథంలో నడిపించడానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని అన్నారు నేను కూడా రైతు బిడ్డ నాకు రైతుల బాధలు నాకు కూడా తెలుసు అన్నారు రుణములు మంజూరు చేసే ప్రతి విషయంలో తాను ముందుండి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కర్నూలు కేడీసీసీ బ్యాంకు ఐదవ స్థానంలో ఉందన్నారు రాబోయే రోజుల్లో కర్నూలు కేడీసీసీ బ్యాంకు ను ఒకటో స్థానంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని బ్యాంకు అభివృద్ధిని ఐదు వేల కోట్లకు పెంచుతానని అన్నారు ఈ స్థాయికి తనను తీసుకువచ్చిన కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు టిడిపి కార్యకర్తలకు మండల స్థాయి జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రమాణ స్వీకార మహోత్సవానికి కోడుమూరు ప్రజలు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# ఈ నెల 13న నగరంలో మెగా జాబ్ మేళా

**50 కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు**

**నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే లక్ష్యం**

**యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

**అనంతపురం , అర్బన్ జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన ద్వారా ఆయన వివరాలు వెల్లడించారు. 13వ తేది ఆర్ట్స్ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో మొత్తం 50కి పైగా నేషనల్,మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. పది, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారి కోసం ఈ జాబ్ మేళా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరాబాద్, బెంగళూరుతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు **https://naipunyam.ap.gov.in/user-registration** ద్వారా రిజిస్ట్రేషన్ కు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9010039901, 8341366022, 9490682810 నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# సత్యసాయి జిల్లాలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కి ఘన స్వాగతం

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**శ్రీ సత్యసాయి ,పాలసముద్రం జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ )** పాలసముద్రం వద్దనున్న నాసిన్ కేంద్రంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని శుక్రవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి నంది విగ్రహాన్ని,, పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి , అధికారు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు

## బక్రీద్ పర్వదిన వేళ పటిష్ట భద్రత చర్యలు చేపట్టండి

### అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్



**అనంతపురం ,ఎస్పీ కార్యాలయం జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ )** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. అనంతరం. అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా , పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్తో సహా సోషల్ మీడియా ప్లాట్ఫామ్లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచామనన్నారు. సైబర్ విభాగం పోలీసులు 24ఐ7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ను సులభతరం చేయాలన్నారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు.

**జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు**

త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్య భాగ్యం కోసం యోగా అవసరం

## డి ఎం అండ్ హెచ్ ఓ డా. బి దేవి






**అనంతపురం, కల్చరల్ జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ )**ఆరోగ్య భాగ్యం కోసం యోగా అవసరమని యోగాసనాలు మెడిటేషన్ వలన మెమరీ పవర్ వర్కింగ్ కెపాసిటీ పెరుగుతుందని డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి. దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగేంద్ర మాస ఉత్సవాలలో భాగంగా నగరంలోని మునిసిపల్ ఆఫీస్ వద్ద మున్సిపల్ సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వివేకానంద ఆర్ట్స్ కాలేజ్ యోగా సెంటర్ గురువు వై. ఆంజనేయులు ఆసనాల ప్రాముఖ్యత తెలియజేస్తూ యోగాసనాలు వేయించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఎం హెచ్ ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం వలన మానసికంగా సంతోషంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. వివేకానంద యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో వివిధ వివేకానంద యోగ సెంటర్లలో ఉచితంగా యోగ క్లాసులు జరుగుతున్నాయి ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ సమాజంలో వ్యాపారస్తులు ఉద్యోగస్తులు విద్యార్థులు కూలీలు ఉన్నారు వీరు విపరీతంగా పని ఒత్తిడికి గురవుతున్నారు. వీరు ప్రతిరోజు ఒక అర్ధగంట సమయాన్ని కల్పించుకుని యోగాసనాలు మెడిటేషన్ చేస్తే పని ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డా. ఈ బి దేవి, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, వివేకానంద ఆర్ట్స్ కాలేజ్ యోగా సెంటర్ గురువు వై. ఆంజనేయులు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట పై దాడి అప్రజాస్వామికం

## పిర్యాదు తీసుకునేందుకు ఎస్ఐ భయపడితే ఎలా -నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం ,జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధు పై టీడీపీ నేతలు దాడి చేయడం అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం ఖండించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై శు క్రవారం టీడీపీ నేతలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, బాధితులు చింతకుంట మధుతోపాటు వైసీపీ నేతలతో కలసి వెళ్లి 4వ పోలీసు స్టేషన్ లో దాడి ఘటనపై పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని 39వ డివిజన్ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో తనతో పాటు స్థానిక కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారన్నారు. అయితే కార్యక్రమం.పూర్తి అయిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు టీడీపీ పాలనలో వైసీపీ కార్పొరేటర్లు ఎలా అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారని సచివాలయ సిబ్బందిని దూషిస్తూ కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధుపై మూకుమ్మడిగా దాడి చేయడం కూటమి పాలనలో అరాచకాలకు నిదర్శనం అన్నారు. దాడి ఘటన తర్వాత 4వ పోలీస్ స్టేషన్ సిఐ కి ఫోన్ చేస్తే తాను లీవ్ లో ఉన్నాను ఎస్ఐ ను కలవమన్నారని,ఎస్ఐకు ఫోన్ చేస్తే స్టేషన్ కు రమన్నారని తాము వెళ్తే భోజనం చేస్తున్నారన్నారు. 50నిమిషాలు గడిచినా ఎస్ఐ భోజనం చేస్తునే ఉన్నారని పిర్యాదు తీసుకునేందుకు భయపడే ఎస్ఐ ఇక ఉద్యోగం ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరం ప్రశాంతంగా ఉండేదని,అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఏనాడు కబ్జాలు, దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు.నేడు కూటమి పాలనలో నగరంలో అరచకాలు అధికమయ్యాయని గత మూడు రోజులుగా ప్రధాన పత్రికలలో వస్తున్న వార్తలే ఇందుకు నిదర్శనం అన్నారు.ఇటీవల తన ఛాంబర్ లోకి సైతం టీడీపీ నేతలు దౌర్జన్యంగా ప్రవేశిస్తే ఎస్పీ కి పిర్యాదు చేసినా పట్టించుకోలేదని,నాడు ఎస్పీ కఠినంగా వ్యవహరించి ఉంటే నేడు ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కాదాన్నారు. చింతకుంట మధు పై దాడి చేసిన భాద్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

బాధితుడు చింతకుంట మధు మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ వసీం పాల్గొని వెళ్లిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు మోహన్ కుమార్,అఖిల్,ఏ ఆర్ కానిస్టేబుల్ నరేంద్ర లతో పాటు 10 మంది వచ్చి మా ప్రభుత్వంలో మీరు ఎలా కార్యక్రమాలు చేస్తారని మూకుమ్మడిగా దాడి చేశారన్నారు.భాద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర మాట్లాడుతూ నగరంలో గతంలో ఎందరో ఎమ్మెల్యేలుగా పనిచేసారని,ఏ ఎమ్మెల్యే కూడా ప్రస్తుత ఎమ్మెల్యే లాగా దాడులు,దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు. అధికారిక కార్యక్రమంలో మేయర్ తోపాటు తన తల్లి అనారోగ్యం వల్ల ఆమె కుమారుడు పాల్గొంటే టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారన్నారు.కమిషనర్ సైతం కార్పొరేటర్లను పక్కన పెట్టి టీడీపీ నేతలతో అధికారిక కార్యక్రమాలు చేయించాలని చెపుతుండటం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలను ప్రజల పక్షాన వైసీపీ తరపున పోరాడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి భారీ విరాళం

## జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప




**అనంతపురము, జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :**ఆపరేషన్ సిందూర్ విజయ స్ఫూర్తి తో భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి రూ. 1,0116 రూపాయల విరాళాన్ని శు క్రవారం కోవూరు నగర్ లో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో అధికారి పి. తిమ్మప్ప కు అనంతపురము హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు తిరువీధుల జగదీష్, ట్రెజరర్ డి. సాయినాథ్ గుప్త విరాళపు చెక్కును అందజేశారు.పరేషన్ సిందూర్ స్ఫూర్తి తో దేశ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తున్న సైనికులకు వెన్ను దన్నుగా మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి రూ. 101116 రూపాయల విరాళాన్ని స్థానిక గుత్తి రోడ్డులో ఉన్న అనంతపురము హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు తిరువీధుల జగదీష్, ట్రెజరర్ డి. సాయినాథ్ గుప్త తదితర దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందజేయడం అభినంద నీయమని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాల్ని అందించాలని, ఉమ్మడి జిల్లాల దాతలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప విజ్ఞప్తి చేశారు. తమ విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంటుందని, త్రివిధ దళాల పతాక నిధికి విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు అనంతపురము కోవూరు నగర్ మూడవ క్రాస్ లో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం ( 08554 – 241146) లో సంప్రదించవచ్చని లేదా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంతపురము ఎస్ బి ఐ సుభాష్ రోడ్ బ్రాంచ్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 62076956433, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ ఎస్ బి ఐ ఎన్0021438 కు ఆన్లైన్ ద్వారా తమ విరాళాలను అందించవచ్చని ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు

# వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలి

## ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్








**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 06 ( రిపబ్లిక్ న్యూస్ )** ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శు క్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవల మీద ఆర్టిజిఎస్ ద్వారా తీసుకున్న ఫీడ్బ్యాక్ పై జిల్లాలోని పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీ వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా, మీకు అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఇచ్చారా లేదా బయటకు రాసి ఇస్తున్నారా, ఇటీవల వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినప్పుడు డాక్టర్ గారు మిమ్మల్ని పరీక్షించారా అంటూ పలు ప్రశ్నలను ప్రజలతో ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది ప్రొఫెషనల్ గా ఉండాలని, ప్రవర్తన మంచిగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వైఖరి మార్చుకొని స్నేహపూర్వకంగా వెలగాలని, ఆసుపత్రి సిబ్బందితో కూడా మాట్లాడి వారికి ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ఆసుపత్రిలోని ఫార్మసిస్టులను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. మీ కార్యాలయంలో మీరు ఎలా మాట్లాడుతారు మీకు తెలిసి ఉంటుందని, ప్రతి ఒక్కరూ మంచిగా ప్రవర్తించాలన్నారు. ఆయా ప్రశ్నలకు సంబంధించిన ఫీడ్బ్యాక్ పై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఏ ఆసుపత్రిలో పరిశీలన జరుగుతుందో తెలియదని, క్షేత్రస్థాయిలో రియాలిటీని తనిఖీ చేయడం జరుగుతుందని, అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాహతకు మించి మాటలు మాట్లాడితే ఖబర్దార్..




**బనగానపల్లె..జూన్ 06(రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లె పట్టణం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దం రెడ్డి రమ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు మీరు అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు ఓడిపోయారో సమాధానం చెప్పండిగెలుపు ఓటమి లు దైవాదినం అని సిద్ధం రెడ్డి రాంమోహన్ రెడ్డి ప్రశ్నించారు.సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి చంద్రబాబు అని ప్రశ్నించారు.హామీలు గురించి మాట్లాడండి అంటే ఏవేవో కథలు చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బనగానపల్లె మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు పసుపల జనార్దన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ మైనారిటీ నాయకులు అత్తర్ జాహిద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, బనగానపల్లె నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు అనిల్,వైఎస్సార్ పార్టీ నాయకులు అంబటి రవి రెడ్డి,కటికవాని కుంట మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం గ్రామ పంచాయితీ సామాజిక బృందం తనిఖీ మరియు ఉపాధి శ్రామికుల అవగాహన సదస్సు.







**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరామపురం గ్రామపంచాయతీ. జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఈరోజు. ఫీల్డ్ అసిస్టెంట్. చైతన్య కుమారు ఆధ్వర్యంలో ఉపాధి హామీ శ్రామికుల సామాజిక తనిఖీ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు నందు అధిక సంఖ్యలో ఉపాధి శ్రామికులు కూటమి నాయకులు. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు ఉపాధి హామీ పథకంలో వచ్చిన సాంకేతిక విధానం కొరకు ఉపాధి హామీ పథకం అంటే ఏమిటి అందులో ఏ విధంగా ఏ పనులు చేయాలి. యాతనాలు ఎలా తీసుకోవాలి. శ్రామికుల యొక్క హక్కులు విధులు ఏమిటి అనే అంశాలపై శ్రామికులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఏ పీ. ఓ. కొండలరావు. టి. ఏ. కాజా మొహిద్దిన్. పాపా రత్నం. ఎస్. ఆర్. పి. సిబ్బంది. సిహెచ్ రాజారావు. రామారావు. వి.ఏడుకొండలు. నాగేశ్వరరావు. ఏ. ఏ సబ్. ఆర్ నాగేశ్వరరావు. సువర్ణ రాజు ఉపాధి శ్రామికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మసులా బీచ్ ఫెస్టివల్లో హెలీ రైడ్స్ ప్రారంభం

**హేలీ రైడ్ తో బీచ్ పరిసరాలను పరిశీలించిన మంత్రి**

**శ్రీ కొల్లు రవీంద్ర, మంత్రి రాష్ట్ర ఘనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి**





**కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)** మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ లో బీచ్ పరిసర ప్రాంతాలతో పాటు మసులా బీచ్ కి వచ్చే పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు.దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఈవెంట్ గా గుర్తింపు పొందిన ఈ ఫెస్టివల్ జూన్ 5 నుంచి 8 వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది.

## మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ కి సూభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ SC,Cell అధికార ప్రతినిధి, పరిశపోగు రాజేష్







**అమరావతి 6 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో నందు తెలుగుదేశం పార్టీ SC,Cell అధికార ప్రతినిధి, పరిశపోగు రాజేష్ గారు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దళిత బహుజన ఉద్ధారకుడు
మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి, దుస్సలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.తాను రాజకీయ వివక్ష మరియు అణిచివేత అనుభవించే అనగారిన వర్గాల పక్షాన పోరాటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఉప్పులేటి గారు పరిశపోగు రాజేష్ గారితో అన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

**-నిందితులను కఠినంగా శిక్షించాలి -ఎస్పీని కోరిన సాకే హరి**




**శ్రీ సత్య సాయి, ధర్మవరం జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :**దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.శుక్రవారం ధర్మవరం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో అత్యాచారానికి గురైన బాలిక బంధువులతో కలిసి ఎస్పి రత్న ని సాకే హరి కలిశారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ. మైనర్ బాలికపై జరిగిన దారుణం చాలా ఘోరమైనదని దీనికి బాధ్యులైన వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు.పేదరికం,అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దళితులనే లక్ష్యంగా దారుణానికి ఒడిగట్టారన్నారు. అభం శుభం తెలియని ఆడపిల్ల పై ఈ దురాగతం చోటు చేసుకుందని మీరే మాకు రక్షణ కల్పించాలన్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా మైనర్ బాలికపై బలవంతపు అత్యాచారం జరిగిందని నిందితులంతా పథకం ప్రకారమే చేయడం దుర్మార్గమన్నారు.దళిత మహిళ హోం మంత్రి కూడా మహిళలు,బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఘోరం తెలిసిన గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించడం తోపాటు బాలికను ఆమె తల్లిని క్షేమంగా అదుపులోకి తీసుకొన్న పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సాకే వినయ్ కుమార్,సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు , ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మంజుల నరేంద్ర,జేఏసీ నాయకులు రామకృష్ణ,గోపాల్,రాకెట్ల సూర్యనారాయణ,ముత్యాలప్ప తడితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఇబ్రహీంపట్నంలో తప్పిన పెను ప్రమాదం

**అనధికార బూడిద లోడింగ్ తో ప్రజల అవస్థలు**

**ట్రక్ టెర్మినల్ పై నుండి బూడిద లారీ పల్టీ**

**జనావాసాల వరకు పల్టీలు కొట్టుకుంటూ పడిన బూడిద లారీ**

**అక్కడే ఆడుకుంటున్న చిన్నారులకు తప్పిన ప్రమాదం**

**అనధికార బూడిద లారీలను తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు**





**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ పై నుండి కిందికి వస్తున్న అక్రమ బూడిద రవాణా లారీ పల్టీలు కొట్టుకుంటూ కిందపడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. గురువారం మధ్యాహ్నం సమయంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ వెనుక ఉన్నటువంటి నివాసాల వద్దకు పైనుంచి కొట్టుకుంటూ రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. బయట ఆడుకుంటున్న పిల్లలు సైతం భయాందోళనలతో పరుగులు తీశారు. ఎంతోకాలంగా పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులు ఎన్నో ఆందోళనలు నిర్వహించినప్పటికీ ఇక్కడి అక్రమ బూడిద రవాణా ఆగక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పోతే ప్రజలవే కదా ప్రాణాలు పోయేది అన్నట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు వీటీపీఎస్ యాజమాన్యం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కండిషన్లో లేని వాహనాలను కొండలు ఎక్కించి ప్రజల ప్రాణాలు తీస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. మరో ఐదు మీటర్ల దూరంలో లారీ పడినట్లయితే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చి ఉండేది. ఏది ఏమైనా బూడిద లారీల వలన ఇప్పటికే వచ్చి మా ఇబ్రహీంపట్నం మొత్తం బూడిద కాలుష్య కూరల్లో చిక్కుకొని రోగాల బారిన పడుతున్న ప్రజలు ఇలాంటి ప్రమాదాలకు బలైతే ఏమవుతుందోనని దిక్కుతోచని స్థితిలో స్థానిక ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్.

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ అజీజ్.**

**రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలని కాంక్ష.**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం లకు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## దేవిరెడ్డి నాగరాజు భౌతిక కాయాన్ని సందర్శించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు




**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల పట్టణానికి చెందిన దేవిరెడ్డి నాగరాజు ఆర్థిక బాధలతో ఆత్మహత్య చేసుకొని చనిపోయారు, అతని మృతదేహాన్ని నందిగామ మార్చురీలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మృతదేహాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన (APBWJ) వ్యవస్థాపక అధ్యక్షులు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సత్కరించిన ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్, ఛానెల్ 5AM ఎడిటర్, పుస్తక రచయత తుర్లపాటి నాగభూషణరావు,జర్నలిస్టు నాయకులు పఠాన్ సైదాఖాన్, జర్నలిస్ట్ అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చెపట్టిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## బుడమేరు వరద నివారణ పనులను వేగవంతం చేయండి

**- అధికారులూ నిరంతరం పర్యవేక్షించండి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, వర్షాకాలం నేపథ్యంలో బుడమేరు వరద శాశ్వత నివారణకు సంబంధించి చేపట్టిన ఫ్లడ్ డ్యామేజ్ రెస్టోరేషన్ (ఎఫ్‌డీఆర్), ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.
శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద రెగ్యులేటరీ, బుడమేరు దానికి సంబంధించిన పులివాగు, బుడమేరు డైవర్షన్ ఛానల్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. ఇప్పటికే చేపట్టిన పనులు, వాటిలో పురోగతి, ఇంకా అవసరమైన సమయంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియా, గండ్లు పడిన ప్రాంతాలు తదితరాలకు సంబంధించి మ్యాపులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారంగా ఏజెన్సీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలిచ్చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదనపు మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ ప్రకారం పనుల పూర్తికి కృషిచేయాలని, నిరంతరం పనుల పరోగతిని సమీక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇరిగేషన్ ఎస్ ఈ ఆర్. మోహన్‌రావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఈఈ పి.గంగయ్య తదితరులుపాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

**చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దుదాం**

**పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయం -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**శ్రీ సత్యసాయి,, పుట్టపర్తి జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
పుట్టపర్తి కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో అభివృద్ధిపై జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా శుక్రవారం ప్రముఖ జయాలుకాస్ జ్యువలరీ కంపెనీ ప్రతినిధులు కోటి రూపాయలతో పలు అభివృద్ధి కేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు.భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తమ వంతు చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని



విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా ప్రకృతభంగా సత్య సాయిబాబా నడవడానికి చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్ది ఫుట్పాత్తులు లైటింగ్స్ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పార్కులు వంటివి అభివృద్ధి పనుల కై శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.



# మొదలైన బడి బాట

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**




ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం లోని కొకస్మాన్నూర్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల యందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది గ్రామ కార్యదర్శి గ్రామసభను నిర్వహించి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ ప్రజలకు యువతకు తెలియజేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల్లోనే,నాణ్యమైన విద్య లభిస్తుందని,విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసానికి, ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందని ఈ సమావేశంలో ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి గారు, కేదారేశ్వర గారు, సంజీవరెడ్డిగారు,మల్లేష్ సార్ గారు, రవికాంత్ రెడ్డి గారు, శ్రీనివాస్ సార్ గారు, సుజనా మేడం గారు, విద్యార్థులు పోషకులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## రాజకీయంగా ఎదురుకోలేక నాపై ఆ సత్య ప్రచారం

### ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ లు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్)**

ఇచ్చోడ మండల కేంద్ర లోని తాజా మాజీ సర్పంచ్ మా కుటుంబాన్ని రాజకీయంగా ఎదురు కాలేక, రాజకీయ కుట్ర లో భాగంగా ఎస్ టి కులం కాదని అధికారులకు పిర్యాదులు చేశారని మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ దేవానంద్, ఇచ్చోడ గ్రామ మాజీ సర్పంచ్ లు ప్రేమల, సునీత లు అన్నారు. ఇచ్చోడలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము లంబాడా లు కాదని 2007 నుండి పిర్యాదులు చేస్తున్నారన్నారు. గత 15 ఏళ్లుగా ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తన ఇద్దరు కూతురు లు గెలుపొంది, ప్రజలకు సేవలు చేశారని, తాను వైస్ ప్రెసిడెంట్ గా మండలం లో సేవలు చేశానని వచ్చే ఎన్నికలో తనను, తన కుటుంబాన్ని ఎదుర్కోలేక కొందరు కుట్ర చేసి, లంబాడా కాదని పిర్యాదు చేశారన్నారు. ఇట్టి పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ తాము లంబాడా కాదని ఉత్తర్వులు ఇచ్చి, పై కమిషనర్ కు వెళ్ళటానికి సమయం ఇచ్చారన్నారు. తాను లంబాడా సర్టిఫికెట్ 1990 ఏడాదిలో పొందినట్లు ఆయన తెలిపారు. తామ తాత ముత్తాతలు లంబాడి చెందిన వారిని తాము గిరిజనులమని వారు పేర్కొన్నారు.

# అట్టహాసంగా టమోటా మార్కెట్ లో ప్రమాణస్వీకారోత్సవం

## త్వరలోనే రాప్తాడుకు వ్యవసాయ మార్కెట్ యార్డు తీసుకొస్తాం -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత







**అనంతపురం,రాప్తాడు జూన్ 6 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

నియోజకవర్గ అభివృద్ధిలో పరిటాల అనే బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా పని చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తో పాటు ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపుగా కక్కలపల్లి టమోటా మార్కెట్ వరకు వచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి వేలాదిమంది కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నూతన మార్కెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో విస్తృతంగా పంట సాగు ఉందని అయితే ఎంత ఖర్చు పెట్టి పంటలు సాగు చేసినా సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుంటారన్నారు. ఇలాంటి సమయంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకుని రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. నిరంతరం హార్టికల్చర్, వ్యవసాయశాఖ అధికారులను సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఏప్రాంతంలో ఎక్కువగా ఏ పంట సాగు చేస్తున్నారో అక్కడ దిగుబడులు ఇతర ప్రాంతాలకు ఎలా తరలించాలన్నది సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు జగన్ని గద్దె దించేందుకు ఏ విధంగా పోరాటం చేశారో ఇప్పుడు రైతుల కోసం అదే తరహాలోనే పని చేయాలన్నారు. గతంలో ఉన్న వారు సరిగా పని చేయలేదు కాబట్టే మీకు ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం ఎప్పటికీ ఉంటుందని.. రైతుల కోసం పని చేయాలని శ్రీరాం సూచించారు.

ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పుడు మార్కెట్ యార్డ్ కమిటీలో స్థానం దక్కిన ప్రతి ఒక్కరూ ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలన్నారు. గతంలో ఎక్కువ మంది పోటీ ఉండటం వలన చివరి వరకు కమిటీ ఏర్పాటు కాలేదని.. చివర్లో పదవులు ఇచ్చినా.. సమయం తక్కువగా ఉండటం వలన సరిగా పని చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మీకు నాలుగేళ్ల సమయం ఉంటుందని.. కచ్చితంగా రైతులకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పంటలు సాగు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ అవసరం అన్నారు. గొందిరెడ్డిపల్లి దగ్గర 30ఎకరాల స్థలం ఉందని.. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. కచ్చితంగా త్వరలోనే మార్కెట్ యార్డు వస్తుందని..అప్పటి వరకు రాప్తాడులో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులంతా నిరంతరం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించాలని.. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలన్నారు. ఒక రైతుకు ఒక పంటలో బాగా లాభం వస్తే.. మిగిలిన వారు కూడా ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధరలు ఉండటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి రైతులకు ఏం కావాలన్నది తమ దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా వాటిని ఎంపీ సాయంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉన్న రాప్తాడుకు ఓ వైపు హంద్రీనీవా, మరోవైపు పీఏబిఆర్ నీరు తీసుకొచ్చి రైతులు పంటలు పండించుకునే విధంగా చేశామన్నారు. ఇప్పుడు నియోజకవర్గం వ్యవసాయంలో అగ్రగామిగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని.. పరిటాల అనే బ్రాండ్ గుర్తుండేలా పనులు ఉంటాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకారం అనంతరం ఛైర్మన్ సుధాకర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పరిటాల కుటుంబాన్ని తమ జీవితంలో మర్చిపోమని రైతుల కోసం శక్తివంచన లేకుండా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామన్నారు..

**మార్కెట్ ఆదాయాన్ని పెంచండి...ఎంపీ పార్థసారథి**

రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీకి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎక్కువగా ఉందని ఇక్కడ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే వనరులు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో కమిటీ సభ్యులు దీనిపై దృష్టి సారించి మార్కెట్ వచ్చిన తర్వాత దానిని అభివృద్ధి చేసే విధంగా చూడాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బును రైతులకు ఉపయోగించాలని సూచించారు. గత ఐదేళ్లలో రాక్షస పాలన సాగిందన్నారు. ఎక్కడ ప్రజలకు ఉపయోగపడే పని చేయకుండా దాడులు అరెస్టులతో రెచ్చిపోయారన్నారు. అందుకే వారిని ప్రజలు పక్కన పెట్టారన్నారు. వారు చేసిన పని వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుని త్వరలోనే పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు మీరు తీసుకొస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తున్నాయని మన పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట ఏది.?

**ఓ ప్రవేట్ వెంచర్లలో అక్రమంగా భారీ గా నిల్వఉంచిన ఇసుక**

**30నుంచి 40 ట్రాక్టర్ల భారీ డంపింగ్ ,పట్టించుకోని అధికారులు**

**తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గంలో.**

**ఎవరు ఏలా నిల్వ చేశారనేది తెలియని పరిస్థితి.**

**వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఇది పరిస్థితి**



వికారాబాద్ జిల్లా 6జూన్ (రిపబ్లిక్ న్యూస్) తాండూరు నియోజకవర్గంలో

ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోతున్నది. తాండూరులో ఇసుక మాఫియాని అడ్డుకునే నాథుడే కరువయ్యారు. దీంతో కాగ్నానది,వాగులు,వంకల నుంచి పరీవాహక ప్రాంతాల వరకు ఇసుకను తోడేస్తున్నారు. ఎలాంటి అనుమతులూ లేకుండా యథేచ్ఛగా అక్రమంగా ఇసుకను తరలిస్తూడంపింగ్ యార్డును ఏర్పాటు చేసుకొని రాత్రివేళ అక్కడి నుంచి తరలిస్తున్నట్లుగా సమాచారం

. తాండూర్ .హైదరాబాద్ రోడ్డు మార్గంలోని వైష్ణవి మోటార్స్ వెనకాల, ఓ ,ప్రైవేట్ వెంచర్లో 20 నుంచి 35 ట్రాక్టర్ ఇసుకను డంప్ చేశారు. ఇంత యదేచ్ఛగా నిల్వచేసిన ఇసుకను ఎవరు గుర్తించకపోవడం అధికారులు ఏం చేస్తున్నారని పలువురు విమర్శలు చేస్తున్నారు

అసలే అంతంత మాత్రంగా భూగర్భ జలాలు ఉండగా ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. సామాన్యులు ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అవసరం వస్తే సవాలక్ష నిబంధనలు చెప్పే వారు అధికారులు ఇసుక అక్రమ రవాణా దారుల విషయంలో మాత్రం నోరు మెదపకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రాత్రి వేళల్లో తరలించే అక్రమ ఇసుక రవాణా సంబంధిత అందరు అధికారులకు తెలుసని, మామూళ్ల మత్తులో మునిగారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక బకాసురులు అధికారులు నాయకులు కుమ్మక్కై అందరూ కలిసే ఈ అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.





### ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ లో అర్హత సాధించిన
## పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు
### :-ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర



పాములపాడు జూన్ 6 రిపబ్లిక్ న్యూస్:-కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకానికి పాములపాడు మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ కి చెందిన వడ్ల.లీలేశ్వర ఆచారి, కాంతం.శ్లోక, మొల్ల.అమానుల్లా, కొంసాలి.కార్తికేయ ఆచారి, రామాపురం.ధరణీశ్వర్ గౌడ్, వడ్డేపాడు.భరత్, కురువ.పల్లవి, కలబండి.ప్రణీత, వడ్డే.వెంకట రోహిత్, బియ్యాల.మణిచరణ్, తేజ, మిద్దూరు.నాగేశ్వరరావు లు, మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ -వి.నాగ రవీంద్ర తెలిపారు. ఎన్ఎంఎంఎస్ కి ఎంపికైన విద్యార్థులకు 9 తరగతి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు ప్రతి సంవత్సరం ఏడాదికి రూ.12వేలు నగదు అందుతాయన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులు సాధించిన విజయానికి ఉపాధ్యాయుల సమిష్టి కృషి కారణమని ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

### జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న వారికి
## కిట్లు పంపిణీ చేసిన సీనియర్ జన సైనికుడు జనసేన రాము.

**పాములపాడు జూన్ 6 రిపబ్లిక్ న్యూస్:-**








జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వీర మహిళలకు, జన సైనికులకు ,జనసేన నాయకులకు ,కార్యకర్తలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం, జనసేన రాము గారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలియజేశారు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా ,ప్రమాద సమయంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నవారికి వైద్య ఖర్చులకు 50 వేల రూపాయల వరకు బీమా వర్తిస్తుందని, జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో వారికి అనేక అవకాశాలు ఉంటాయని ,జనసేన పార్టీతో ఎల్లప్పుడూ అనుసంధానం ఉంటుందని వారు తెలియజేశారు, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను ఏదైనా ప్రమాదవశాత్తు జరిగే పరిణామాలకు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాలను చేపట్టారని వాడాల, మద్దూరు ,కృష్ణానగర్, పాములపాడు, ఇస్కాల గ్రామాలలో క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు, అభిమానులకు సీనియర్ జన సైనికుడు జనసేన రాము ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టీ.వెంకటేష్, పి.మనోజ్, శివ, సూర్య బాబు, ప్రవీణ్ కుమార్, జగదీష్ బాబు, మధు, భాష ,అనకాళి శ్రీను, శేఖర్,సాయి, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర, అల్ల బకాష్, గాబ్రియల్, తదితరులు పాల్గొన్నారు.

# హఫీజాను వేధిస్తున్న మున్సిపల్ అధికారులు తీరు సరైనది కాదు

## పట్నం రాజేశ్వరి



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)**
హఫీజాను మానసికంగా వేధిస్తూ ఆర్థికంగా నష్టపరుస్తున్న మున్సిపల్ అధికారుల తీరు సరైనది కాదని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. వివరాల్లోకి వెళితే బుధవారపేట నివాసి అయిన హఫీజా విఠల్ నగర్ నందు (మయూరి హొమ్స్ దగ్గరలో) 2.25 సెంట్ల ప్లాట్ ను 2000 సంవత్సరములో %K.J%.రెడ్డీ నుండి కొనుగోలు చేయడం జరిగింది. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక ఇంటి నిర్మాణం చేసుకోలేక పోయినది. 2024 సంవత్సరములో ఇంటి నిర్మాణం చేపట్టాలన్ని నిర్ణయించి మున్సిపల్ కార్యాలయంలో అప్రూవల కోసం దరఖాస్తు చేసుకున్నది. మున్సిపల్ అధికారులు ప్లాట్ లో ఇంటి నిర్మాణం కొరకు %G%+2 అప్రూవల్ మంజూరు చేయడం జరిగింది.హఫీజా బ్యాంకులో ఇంటి నిర్మాణం కొరకు లోన్ మంజూరు చేసుకున్నది. తరువాత ఇంటి నిర్మాణం మొదలు పెడితే విఠల్ నగర్ లో హఫీజా ప్లాట్ ఎదురుగా వున్న శర్మ , కాలనీ లోని ప్రసాద్, సుబ్బారెడ్డి, నాగభూషణం తదితరులు వచ్చి, ఇది పార్కు స్థలం కట్టడానికి వీలులేదు అని అడ్డగించి వేసి వున్న పిల్లర్లను దౌర్జన్యంగా ప్రొక్లైయిన్ తో తొలగించి హఫీజాను ఇబ్బంది పెట్టడం జరిగింది.స్థానిక శాసనసభ్యురాలు దగ్గరికి హఫీజా భర్తను రమ్మని పిలిపించడం జరిగింది. హఫీజా భర్త తన దగ్గర వున్న డాక్యుమెంట్లు అన్నీ ఆధారాలతో శాసనసభ్యురాలికి చూపించి జెన్యూన్ ప్లాట్ అని చెప్పడం జరిగింది. 10.02.2025 వ తేదీన హఫీజా ప్రజా వినతుల పరిష్కార వేదికలో మున్సిపల్ అధికారులకు అర్జీ ఇవ్వడం జరిగినది. ప్లాట్ డాక్యుమెంట్లు చూపించి అప్రూవల్ మంజూరు చేసిన పత్రాలను మున్సిపల్ అధికారులకు ఇవ్వడం జరిగినది. కానీ ఈ రోజు వరకు మున్సిపల్ అధికారులు మైనార్టీ మహిళ హఫీజా అర్జీకి పరిష్కారం చూపకుండా న్యాయం చేయకుండా నిర్లక్ష్యం వహించడం శోచనీయమని పట్నం రాజేశ్వరి అన్నారు. కాలనీ వారికి డాక్యుమెంట్లలో వున్న వాస్తవాలు తెలియజేసి వారు హఫీజాను ఇబ్బంది పెట్టకుండా చూడాలని ఆమె తెలిపారు.

## విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలి.



**కర్నూలు ప్రతినిధి జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**జిల్లాలోని నారాయణ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా అవార్డులు రావడం గమనార్హం అని, అందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని నారాయణ పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. స్థానిక ఎలుకూరు బంగ్లా నారాయణ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొని ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన వారికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల జాబితాలో మాధవనగర్, ఎలుకూరు బంగ్లా నారాయణ విద్యార్థులు నలుగురు ఉండడం విశేషమన్నారు. ప్రతిభ అవార్డులు విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం, వారి ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుందన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పాఠ్య ప్రణాళిక వాటి అమలలో మార్పులు చేసుకుంటూ ముందుకెళ్లడం వల్ల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని సంతోషంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి నరేశ్, కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష, ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్, ఎ డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జూన్ 06(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరులకు ఎం.పి బస్తిపాటి నాగరాజు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం , కరుణ , విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు.. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలన్న ఎం.పి, అల్లా ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

### మిడుతూరు మండలంలోని, 4 వేల ఎకరాల భూములను

# భారత్ సిందూర్ పారిశ్రామిక వాడగా పేరు పెట్టండి

**ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను, మహిళా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించాలి**

**కలమందలపాడు చెరువుకు ఒక టి.ఎం.సి. నీటిని నింపాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి**

**నందికొట్కూరు, జూన్ 06, (రిపబ్లిక్ న్యూస్) :**
నందికొట్కూరు నియోజకవర్గం, మిడుతూరు మండలంలో ఉన్న 4 వేల ఎకరాల భూములలోని ఖనిజ సంపదను రాష్ట్ర ప్రభుత్వం భారత్ సింధూర్ పారిశ్రామిక వాడగా నామకరణం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మిడుతూరులోనీ, మండల నాయకులు నాగిరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఖనిజ సంపద, కలమందలపాడు చెరువుకు ఒక టి.ఎం.సి. నీటిని నింపాలనే డిమాండ్లతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలోని, పై పాలెం, నాగలూటి, కడుమూరు, మాసపేట గ్రామాల పరధిలో ఖనిజసంపద కలిగిన 4 వేల ఎకరాల భూములను 2009 - 14 మధ్య కాలంలో ఏపీఐఐసి ద్వారా సర్వే చేయడం జరిగిందని, ఈ భూములను బడా కంపెనీ లకు దారదత్తం చేయడం భావ్యం కాదని లబ్బి.వెంకటస్వామి అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎం.ఎస్. ఎం.ఈ పథకం క్రింద నియోజకవర్గంకు ఒక పారిశ్రామిక వాడగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ప్రకటించిన విషయం గుర్తు



చేశారు. ఆ నేపథ్యంలో నందికొట్కూరు నియోజకవర్గం, మిడుతూరు మండలంలోని, 4 వేల ఎకరాల భూములను కూడా పారిశ్రామిక వాడగా గుర్తించి, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల, ఏసి సిహెచ్ ఈ సంఘాలలో అర్హులైన ఈ నియోజకవర్గం యువతి, యువకులను పారిశ్రామికవేత్తలు రాణించేలా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకట స్వామి కోరారు.

**కలమందలపాడు చెరువును హెచ్.ఎన్. ఎస్. ఎస్. కాలువ నీటితో నింపాలి**

మిడుతూరు మండలంలోని, కలమందలపాడు చెరువుకు హెచ్.ఎన్.ఎస్. ఎస్. కాలువ ద్వారా సాగునీటితో నింపాలని రాష్ట్రప్రభుత్వం ను ఆయన కోరారు. నందికొట్కూరు నియోజకవర్గం నుండి అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లా, చిత్తూరు జిల్లాలోని, కుప్పం నియోజకవర్గం వరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నీరు వెళ్తుందని, ప్రారంభంలోనే ఉన్న కలమందలపాడు చెరువుకు ఒక టీఎంసి ల నీరు అందిస్తే ఈ చెరువు క్రింద 20 వేల ఎకరాలు సస్య శ్యామలంగా పంటలు పండుతాయని, తద్వారా రైతులు సంతోషంగా ఉంటారని అయన తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకట స్వామి రైతులు, గ్రామ సర్పంచ్ లతో పాటు తహసీల్దార్ శ్రీనివాసులు ను కలిసి కరపత్రాలు అందించి, ఈ ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో భారత్ సిందూర్ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మండల స్థాయి పెద్దలు నాగిరెడ్డి, జలకనూరు ఎంపిటిసి హరిసర్వోత్తమ రెడ్డి, తలముడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు, కడుమూరు సర్పంచ్ జీవరత్నం, మిడుతూరు గ్రామ నాయకులు బక్కన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రేశ్వర దేవాలయ నూతన షాపింగ్ కాంప్లెక్స్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు 6జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ భద్రేశ్వర దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులకు నూతన కాంప్లెక్స్ నిర్మాణంతో వారి వ్యాపారం మరింతగా అభివృద్ధి చెంది వారి కళలకు సహకారం అందుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.
శుక్రవారం తాండూరు పట్టణంలోని భద్రేశ్వర దేవాలయ సమీపంలో దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజ నిర్మాణ పనుల కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ భద్రేశ్వర దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ సరిగా లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారని, అన్నారు కొత్త కాంప్లెక్స్ నిర్మాణంతో వారి



వ్యాపారం అభివృద్ధి చెందటంతో పాటు అందరికీ ఉపాధి మరింతగా కలుగుతుందని అన్నారు. దీని ద్వారా వ్యాపారస్తులు కు లాభాలు చేరి వారి కల నెరవేరబోతుందని అన్నారు. కాంప్లెక్స్ నిర్మాణానికి వ్యాపారస్తులు కూడా సహకరించాలని అన్నారు. అర్హులైన వారికే దుకాణాలు కేటాయించేలా చూడాలని ఆదే శించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చొరవచూపిన



రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ ను అభినందించారు. మరోవైపు తాండూరు నుంచి చించొల్లి వరకు కొత్త రైల్వే ఏర్పాటు కాబోతుందని తెలిసినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ రైల్వే లైన్ నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, యువదల్, పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

## శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండగ జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఐపిఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)**
రేపు( శనివారం ) బక్రీద్ పండుగ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ముస్లిం సోదరులకు , పోలీసు సిబ్బందికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు .
బక్రీద్ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని, అల్లాహ్ అందరిని ఆశ్వీరదించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్ళింపు, పోలీసు బందోబస్తు ఏర్పాట్ల పై పోలీసు అధికారులు గట్టి భద్రత చర్యలు చేపట్టాలని తెలియజేశారు. పుకార్లు, వదంతులను నమ్మకూడదని , ఏ చిన్న సమస్య ఉన్నా డయల్ 100 కి గాని , స్థానిక పోలీసులకు గాని ప్రజలు తెలియజేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి జూన్ 06(రిపబ్లిక్ న్యూస్)**
ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్



కర్నూలు, ప్రతినిధి జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్)
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులకు, కుటుంబ సభ్యులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు, అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు..ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ముస్లిం సోదరులు అందరూ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ముస్లిం సోదరలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన చల్లా శ్రీలక్ష్మి రెడ్డి



**కర్నూలు ప్రతినిధి జూన్06 (రిపబ్లిక్ న్యూస్) :**
అవుకు మండల ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు చల్లా శ్రీలక్ష్మి రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని శ్రీలక్ష్మి రెడ్డి ఆకాంక్షించారు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని చల్లా శ్రీలక్ష్మి రెడ్డి ఆకాక్షించారు.

## మార్గదర్శి - బంగారు కుటుంబం కింద పర్వతారోహకుడు సురేష్ ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ఆర్థిక చేయూత

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి జూన్ 06(రిపబ్లిక్ న్యూస్)**మార్గదర్శి - బంగారు కుటుంబం కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందించారు. శుక్రవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలానికి చెందిన సురేష్ బాబు అనే పర్వతారోహకుడికి మార్గదర్శి - బంగారు కుటుంబం (%P4-Policy%) కింద ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారు అందించిన రూ.4 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శి - బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.. ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి. సురేష్ బాబు కు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్, శ్రీధర్, సి.పి.ఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల నుంచి మమ్ములను రక్షించండి

- ఏ.కోడూరులో బాధిత రైతుల వేడుకోలు
- వందల ఏళ్ల నాటి మా భూములపై భూమాఫియా కన్ను
- రెండేళ్ల క్రితం మా పై దాడి
- ఇంతటితో ఆగకుండా మళ్లీ మొదలైన కబ్జాదారుల బెదిరింపులు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు చొరవ తీసుకోవాలని బాధిత భూ యజమానుల విజ్ఞప్తి

**బండి ఆత్మకూరు,జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** బండి ఆత్మకూరు మండలం, ఏ.కోడూరు గ్రామానికి చెందిన చిన్న,సన్నకారు రైతులమైన మాపట్టా భూములపై బడా బాబులు, భూ కబ్జాదారులు కన్నేసి మమ్ములని భయభ్రాంతులకు గురి చేస్తు,తరచు ఇబ్బందులు కలిగిస్తున్నారని వారి నుంచి మాకు రక్షణ కల్పించడంతో పాటు మాకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన దళిత శెల్వరాజ్, బాలస్వామి,గనిలక్ష్మీ, శ్రీకాంత్ లింగమయ్య మంగళ తిరుపతిలతో పాటు మరింత మంది బాధిత రైతులు వేడుకుంటున్నారు. ఈ సంఘటనపై నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణాలు విచారణ జరిపించి తమకు తగు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. ఇందులో భాగంగా బాధిత రైతులు శుక్రవారం విలేకరులతో వారిపై జరుగుతున్న దాడులు, బెదిరింపుల గురించి వివరించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం అయ్యవారి కోడూరు గ్రామానికి చెందిన పొలిమేరలో సర్వేనెంబర్,131/1, 131/2 నంబర్లలో సి.బాలస్వామిబి0.80 సెంట్లు,గని లక్ష్మిబి0.50 సెంట్లు,
సెల్వరాజ్ బి0.72 సెంట్లు,నల్లారెడ్డిబి0.59 సెంట్లు, చాకలి సంజీవబి0.44 సెంట్లు,అయ్యలూరు మదర్స 0.65 సెంట్లు,నల్ల బోతుల శేషన్నబి0.40 సెంట్లు, బి లింగమయ్యబి0.48 సెంట్లు కలిగి ఉన్నారన్నారు. వీటితోపాటుసర్వే నెంబర్: 579 లో నల్లారెడ్డిబి0.25 సెంట్లు,ఈడిగ సుబ్బరాయుడుబి0.75 సెంట్లు, సుబ్బారెడ్డిబి0.50 సెంట్లు, మంగలి తిరుపతిబి0.50, నరసింహయ్యబి 0.40 సెంట్లు, ఓబయ్యబి0.40 సెంట్లు కలిగి ఉండటంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆర్ఓఆర్ రికార్డ్ లు, దశాబ్దాల కాలము నుండి స్వాతంత్రం రాకపూర్వం నుండి మా హక్కు అనుభవంలో గల భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ క్రమంలో భీమవరం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు గత రెండేళ్ల క్రితం నకిలీ డాక్యుమెంట్లతో రీసర్వే జరిగే క్రమంలో పొలం వద్దకు చేరుకొని మాపై దాడి చేసి రెవెన్యూ అధికారులను బెదిరిస్తూ ఈ పొలాలు మా వెంట దౌర్జన్యానికి పాల్పడ్డారన్నారు. ఆనాడు జరిగిన దాడిలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని అదే రోజు పోలీసులు స్టేషన్కు పిలిపించి వారిని హెచ్చరించారన్నారు. ఆ తర్వాత మళ్లీ ఈ మధ్యకాలంలో వారు మళ్లీ మా వెంటపడుతూ మమ్ములను, మా కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వారికి ఆ భూమిపై ఎలాంటి హక్కు, అనుభవాలు లేకున్నా పేద ప్రజలమైన మమ్ములను ఈ రియల్ మాఫియా,భూ కబ్జాదారుల మాఫియా దౌర్జన్యాలకు దిగుతూ మా భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గతంలో వారిపై బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. మా జీవనాధారమైన మా తాత ముత్తాతల కాలం నుంచి మా జీవనాధారమైన ఈ పట్టా భూములను కోల్పోతే మా కుటుంబ పోషణ భారం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్న భూ యజమానులు

### మా తాత, ముత్తాతల కాలం నుంచి అనుభవంలో ఉన్నాం - భూ యజమాని శ్రీకాంత్



తాత ముత్తాతలు నుండి అనుభవిస్తున్న మా భూములను నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేసేందుకు భూ కబ్జాదారుల గ్యాంగ్ రియల్ మాఫియా గ్యాంగ్ ప్రయత్నం చేయడం చాలా అన్యాయమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలని భూ యజమానులు శ్రీకాంత్ కోరారు

### భూ కబ్జా దారుల నుంచి రక్షణ కల్పించండి - చింత మాని బాలస్వామి భూ యజమాని



నంద్యాల జిల్లా అయిన తర్వాత భూకబ్జాదారులు రియల్ మాఫియా గ్యాంగులు గ్రామీణ ప్రాంతాల పైన పేద చిన్న,సన్నకారు రైతుల పైన చిన్న కమతాల పైన కన్నేసి కబ్జాలకు పాల్పడేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి భూ రియల్ దందాలను కట్టడి చేసేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సార్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దశాబ్దాల కాలం నుండి అనుభవిస్తున్న మా భూములను నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారిపై చట్టపరంగా వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరుచున్నామన్నారు.

# 15మంది పేకాట రాయుళ్ళు అరెస్టు



**మంత్రాలయం జూన్ 7(రిపబ్లిక్ న్యూస్):-**
కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పాత్రికేయుల సమావేశం లో సీఐ మంజునాథ్ తెలిపిన వివరాల మేరకు కోసిగి మండల పరిధిలోని చిన్న భూంపల్లి గ్రామం లో పొలాల్లో వేపాచెట్టు కింద 52ముక్కలట అందర్ బందర్ పేకాట ఆడుతున్నారని సమాచారంతో కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ప్రదేశం వెళ్లి అందర్ బందర్ పేకాట అడుతున్న 15మంది వ్యక్తుల పట్టుకొని వారి వద్ద నుండి 52000వేలు,07 సెలుఫోన్లు,6మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొన్నారు.వ్యక్తులు కోసిగి మండలం చిన్న భూంపల్లి గ్రామానికి చెందిన వారు 9మందిబలోని హనుమంతు s/o లక్ష్మయ్య(40),మాధవరం నర్సయ్య s/o లక్ష్మయ్య(36),మాధవరం శివ కుమార్ s/o ఉరుకుందు(30), మాధవరం నాగరాజు s/o హుసేని(45), చాకలి శివకుమార్ s/o లక్ష్మయ్య(40), కొట్టాల రమేష్ s/o రాముడు(30), కల్లూరు పద్మయ్యs/o వెంకన్న చాకలి(36),నాగేంద్ర s/o రామయ్య(40), జింకల మధసాబ్ s/o పీర్ సాహెబ్(53),డి. బెళగల్ గ్రామానికి చెందిన వ్యక్తి కాటిగేని వీరేష్ s/o నర్సన్న(42),జంపాపురం గ్రా%ట%మానికి చెందిన వ్యక్తి మాల చిదానంద s/o మాల నర్సన్న(46),ఐరన్గల్ గ్రామానికి చెందిన వ్యక్తి తారపురం రంగయ్య s/o పక్కిరయ్య(45),రాంపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వద్దే నరసింహాs/o తిక్కన్న(20),షేక్ వాహబ్ s/o రజాక్(25),ఖాశిమ్ s/o రసూల్ సాబ్(45),ఈ 15మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ మంజునాథ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ హనుమంతు రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**నంద్యాల,** , జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):
సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్టు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదలవుతాయని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్):**
త్యాగానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనారిటీలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తనకుమారుడైన ఇస్మాయిల్ ను బలి ఇవ్వడాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు అందరూ బక్రీద్ పండుగను జరుపు కొంటారని పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం శాంతి,త్యాగానికి ప్రతీక అని పేర్కొంటూ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటన లో మంత్రి పేర్కొన్నారు.ర

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే

# లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

**సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని ఎస్పీ తెలియచేశారు.

# మహానందిలో నేడు యోగాంధ్ర

**మహానంది, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది దేవస్థానం ప్రాంగణంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించడంతో పాటు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి బెలూన్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారితో పాటు జిల్లా ఉన్నతాధికారులు హాజరు అవుతారని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఏఈఓ మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 9న దేవదాయ శాఖ మంత్రి రాక

మహానంది, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈనెల 9వ తేదీన మహానంది క్షేత్రానికి వస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహానందిలో నూతనంగా నిర్మించిన టీటీడీ వసతి గృహాలను ప్రారంభిస్తారని చెప్పారు. దీంతో పాటు నూతనంగా నిర్మించబోయే 55 వసతి గృహాల నిర్మాణానికి భూమి పూజ చేస్తారని అన్నారు. తమ్మడపల్లె గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ పునర్నిర్మాణం కోసం భూమి పూజ చేయనున్నట్లు వివరించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రైతులకు రాయితీపై జీలుగులు మరియు
# పాడి రైతులకు దానా పంపిణీ.....!!!




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం, కంచల గ్రామంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు, పాడి రైతులకు దానా పంపిణీ చేసిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ.......!!! ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులను అన్ని రకాల ఆదుకోవాలని ఆలోచనతో రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వీరస్వామిన్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాల ఆదుకొని ముందుకు నడుస్తుందని అతి త్వరలో రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లో జమవుతాయని వీరాస్వామిన్ పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాసు విలేజ్ వెటర్నరీ డాక్టర్ సుష్మ మరియు రైతులు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే చర్యలు



గుంటూరు జిల్లా అమరావతి ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)
ఏపీలో బక్రీద్ సందర్భంగా ఎవరైనా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే జంతువుల సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయడు హెచ్చరించారు. రాష్ట్రంలో జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం వధపై నిషేధం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు జంతు వధ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. చట్టాలను గౌరవించి స్వచ్ఛందంగా వధను నిషేధించాలని ఆయన కోరారు

## ఎన్టీఆర్ కళాశాల లో విద్యార్థులకు
## యోగ క్లాసులు నిర్వహించిన
## యోగ గురూజీ " గాడిపర్తి సీతారాం ".




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ యన్టీఆర్ జిల్ల నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య వారి ఆదేశానుసారం అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ కార్యక్రమాలలో భాగంగా యం.ఆర్.ఆర్.కళాశాల ఛైర్మన్ భాను ప్రసాద్ వారి ఆధ్వర్యం లో శుక్రవారం రోజున కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహించిన యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు . ఈ సందర్భంగా యోగా గురుజి " గాడిపర్తి సీతారామారావు " మాట్లాడుతూ యోగ వలన విద్యార్థులకు ఏకాగ్రత తో పాటుగా, మానసిక ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఛైర్మన్ భాను ప్రసాద్, ప్రిన్సిపల్ మాధురి, లెక్చరర్లు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కలిసికట్టుగా కృషిచేద్దాం

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (సిఆర్ఏఎఫ్) ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

# ఒత్తిడి రహిత జీవితానికి యోగా

**జీవనశైలి వ్యాధుల నుంచి యోగా రక్షణ కల్పిస్తుంది**
**సమాజంలోని ప్రతి వర్గానికీ యోగాను చేరువచేసేందుకు కృషి**
**బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా న్యాయవాదుల థీమ్ యోగా**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఒత్తిడి రహిత జీవితానికి యోగా ఉపయోగపడుతుందని. డయాబెటీస్, హైపర్ టెన్షన్, స్థూలకాయం వంటి జీవనశైలి రుగ్మతల నుంచి యోగా రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
యోగాంధ్ర–2025 మాసోత్సవాల సందర్భంగా శు క్రవారం విజయవాడలోని బీఆర్టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ బార్ అసోసియేషన్ భాగస్వామ్యంతో లాయర్ల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ. విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని, ఇందులో భాగంగా రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం లాయర్లతో థీమ్ యోగా నిర్వహించినట్లు వెల్లడించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌లో చాలా సరళమైన ఆసనాలు ఉన్నాయని. వీటిని చిన్నాపెద్దా, స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా ఎవరైనా చాలా తేలిగ్గా ప్రాక్టీస్ చేయొచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర ద్వారా జూన్ 21 నాటికి కనీసం రెండు కోట్ల మందికి యోగాను నేర్పాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. చేసే పనిని ధ్యాసతో చేస్తూ మంచి ఫలితాలు వచ్చేందుకు యోగాసనాల ఆచరణ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.
కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే బాషా, సెక్రటరీ కేవీ రంగారావు, మాజీ కార్యదర్శులు జున్ను శ్రీధర్, పుప్పాల శ్రీనివాసరావు, సభ్యులు పి.జయలక్ష్మి, టి.హరికృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతిల్లేహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ.. తొలిరోజు ప్రశాంతం

**- సెషన్-1లో 87.65 శాతం మంది అభ్యర్థుల హాజరు**
**- ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట భద్రత**
**- నిరంతర పర్యవేక్షణతో సజావుగా పరీక్షల నిర్వహణ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్–1లో 1,150 మంది అభ్యర్థులకుగాను 1,008 (87.65 శాతం) మంది హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పీఎస్‌సీఎంఆర్)లోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# హోరా హోరీగా జరుగుతున్న బీచ్ కబడ్డీ పోటీలు - వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్.

## కొల్లు రవీంద్ర, రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి

**కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్ మారుతుందని రాష్ట్ర ఘనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.. మచిలీపట్నం బీచ్ లో శుక్రవారం మంత్రి మాట్లాడుతూ బీచ్ క్రీడలకు మచిలీపట్నం ఎంతో అనువైందని భవిష్యత్తు లో బీచ్ క్రీడలకు హబ్ గా మచిలీపట్నం మారుతుందన్నారు. ప్రజలు కూడా ఉత్సాహంగా బీచ్ ఫెస్టివల్ లో పాల్గొంటున్నారన్నారు.
మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12 వ జాతీయ బీచ్ కబడ్డీ సీనియర్ పురుషులు మరియు మహిళల పోటీలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి 7 గంటలకు మొదలై అర్థ రాత్రి వరకు జరిగాయి.ఈ పోటీలకు దేశం నలుమూల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు 22 టీమ్ లు, పురుషులు 23 టీములు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లలో పాల్గొన్న టీమ్ లు అందులో గెలుపొందిన జట్ల వివరాలు.
సీనియర్స్ మహిళల జట్ల పోటీల వివరాలు.బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు 50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. గోవా పై హర్యానా జట్టు 49/6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. డిల్లీ పై ఆంధ్రప్రదేశ్ జట్టు
53/17 పాయింట్ల తేడాతో విజయం




సాధించింది. విదర్భ పై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.
తెలంగాణ పై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.
పాండిచ్చేరి పై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.



ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.
కర్ణాటక పై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.
పురుషుల విభాగం జట్ల పోటీల వివరాలు. ఒడిస్సా పై కేరళ జట్టు 51/41 పాయింట్ ల తేడాతో విజయం సాధించింది. విదర్భ పై ఢిల్లీ జట్టు 45/10 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.
చత్తీస్గడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో
విజయం సాధించింది. జార?ండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. తెలంగాణ పై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్లు తేడాతో విజయం సాధించింది కర్ణాటక పై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.పాండిచ్చేరి పై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్లు తేడాతో విజయం సాధించింది.